ప్రభాత
తెలుగు దినపత్రిక
jayabheridaily.com
# జయభేరి
ప్రజల పక్షాన అక్షర యజ్ఞం
సంపుటి : 01
సంచిక : 198
పేజీలు : 5
వెల : 4
మల్కాజిగిరి
మంగళవారం 27-02-2024

KISHAN COMPUTERS
SALES & SERVICE
Computers, Laptop Repair
Mother Board Repair,
Printers Repair,
Catrige Refilling,
New Catriges,
Ink Bottles, Accessories
Near MRO Office, Opp. Shamirpet Lake,
Shamirpet Mandal, Medchal Dist.
Cell: 80994 82143, 99488 05009

## రష్యా దాడి..
### 31 వేల మంది సైనికులు మృతి
- ఉక్రెయిన్ అధ్యక్షుడు వోలోడిమిర్ జెలెన్స్కీ వెల్లడి



**జయభేరి, కీవ్, ఫిబ్రవరి 26:**
రష్యా దాడి వల్ల తమ దేశానికి చెందిన 31 వేల మంది సైనికులు చనిపోయినట్లు ఉక్రెయిన్ అధ్యక్షుడు వోలోడిమిర్ జెలెన్స్కీ తెలిపారు. అయితే రెండేళ్లుగా సాగుతున్న యుద్ధంలో ఎంత మంది సైనికులు గాయపడ్డారన్న విషయాన్ని వెల్లడించబోనని జెలెన్స్కీ చెప్పారు. ఎందుకంటే ఆ అంశం రష్యా సైన్యానికి ఊతం ఇచ్చినట్లుగా ఉంటుందని ఆయన అన్నారు. ఇప్పటి వరకు ఉక్రెయిన్ అధికారికంగా మృతుల సంఖ్యను వెల్లడించిన సందర్భాలు తక్కువే. కానీ కొందరి అంచనాల ప్రకారం ఆ సంఖ్య భారీగానే ఉంటుందని భావిస్తున్నారు.ఆదివారం జెలెన్స్కీ మృతుల వివరాలను వెల్లడించారు. మృతుల సంఖ్యపై ..మిగతాది 2 లో

## లిక్కర్ స్కామ్..
### సుప్రీం తీర్పుపై ఆసక్తి



**జయభేరి, న్యూఢిల్లీ, ఫిబ్రవరి 26**
ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్కి ఈడీ ఏడోసారి సమన్లు పంపింది. లిక్కర్ స్కామ్లో ఇప్పటికే ఆరోపణలు ఎదుర్కొంటున్నారు కేజ్రీవాల్. ఈ కేసులో ఆరు సార్లు సమన్లు పంపినా కేజ్రీవాల్ విచారణకు హాజరు కాలేదు. అయితే...ఈ సమన్లపై ఆయన స్పందించారు. కోర్టు తీర్పు కోసం ఎదురు చూస్తున్నట్టు వెల్లడించారు. పదేపదే ఇలా సమన్లు పంపడం కన్నా కోర్టు ఏదోటి తేల్చేయాలని అన్నారు. ఏడోసారి కూడా సమన్లను పట్టించుకోలేదు కేజ్రీవాల్. కేవలం కాంగ్రెస్తో తాము చేతులు కలుపుతున్నందుకే బీజేపీ కుట్ర పూరితంగా తమను టార్గెట్ చేసినట్టు ఆరోపించారు. లోక్సభ ఎన్నికల ముందు I.N.D.I.A కూటమిని విచ్ఛిన్నం చేయాలని చూస్తోందని మండిపడ్డారు. ఆ కూటమితో తెగదెంపులు చేసుకోవాలనే ఇలా బెదిరింపులకు పాల్పడుతోందని విమర్శించారు. లిక్కర్ స్కామ్ కేసులో ఈడీ కోర్టు వరకూ వెళ్లింది. అలాంటప్పుడు కోర్టు తీర్పు ఏమిస్తుందో ఎదురు చూడాలిగా..? కోర్టు నిర్ణయమేంటో తెలుసుకోవాలిగా. ప్రస్తుతం ఈ కేసు కోర్టులో ఉంది.

## పరువు నష్టం కేసులో తప్పును అంగీకరించిన కేజ్రీవాల్
- వర్యలు తీసుకోవద్దని సుప్రీం కోర్టు ఆదేశం



**జయభేరి, న్యూ ఢిల్లీ, ఫిబ్రవరి 26:**
కేజ్రీవాల్ పిటిషన్పై నేడు సుప్రీంకోర్టు విచారణ చేపట్టింది. విచారణలో భాగంగా పరువుకు భంగం కలిగించేలా ఉన్న ఆ వీడియోను రీట్వీట్ చేయడం పొరపాటు అని, కేసును మూసివేయాలని కేజ్రీవాల్ కోరారు. ఈ మేరకు కేజ్రీవాల్ తరపున సీనియర్ న్యాయవాది అభిషేక్ మను సింఘ్వీ న్యాయస్థానానికి తెలిపారు. కేజ్రీవాల్ తన తప్పును అంగీకరించినందున ఈ కేసులో ఫిర్యాదుదారుని సూచనను సుప్రీంకోర్టు కోరింది. ఈ కేసులో కేజ్రీవాల్పై ఎలాంటి బలవంతపు చర్యలు తీసుకోవద్దని ట్రయల్ కోర్టును సర్వోన్నత న్యాయస్థానం ఆదేశించింది. అనంతరం తదుపరి విచారణను మార్చి 11కి వాయిదా వేసింది. 2018 పరువు నష్టం కేసు లో ఆమ్ ఆద్మీ పార్టీ అధినేత, ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ కు ఊరట లభించింది. యూట్యూబర్ ధ్రువ్ రాథీ వీడియోను రీట్వీట్ చేసిన కేసులో కేజ్రీవాల్పై ఎలాంటి బలవంతపు చర్యలు తీసుకోవద్దని ట్రయల్ కోర్టును సర్వోన్నత న్యాయస్థానం ఆదేశించింది. యూట్యూబర్ ధ్రువ్ రాథీ 2018 మే నెలలో రూపొందించినట్లు చెబుతున్న ఓ వీడియోను కేజ్రీవాల్ తిరిగి ట్వీట్ చేశారు. దీనిపై విచారణ చేపట్టిన హైకోర్టు.. ఒకరిని కించపరిచేలా ఉన్న వీడియోను ఇతరులకు పంపడం కూడా పరువునష్టం చట్టం కింద నేరమే అవుతుందని, అలాంటి విషయాల్లో బాధ్యతాయుతంగా వ్యవహరించాలని స్పష్టం చేసింది. ట్రయల్ కోర్టు సమన్లను కొట్టివేయడానికి నిరాకరించింది. దీనిపై కేజ్రీవాల్ సుప్రీంకోర్టును ఆశ్రయించారు.


2లో

# నిర్దేశిత లక్ష్యం మేరకు పన్ను వసూలు సాధించాలి

నిర్దేశిత లక్ష్యం మేరకు పన్ను వసూలు సాధించాలి
నాన్డ్యూటీ పెయిడ్ లిక్కర్ రవాణా అరికట్టాలి
వాణిజ్య పన్నులు, రిజిస్ట్రేషన్ శాఖకు సొంత భవనాలు ఉండాలి
సమగ్రమైన ఇసుక విధానంతో అక్రమాలను అడ్డుకోవాలి
గనుల శాఖ విధించిన జరిమానాలు వసూలు చేయాలి
ఏళ్లుగా తిష్టవేసిన అధికారులను బదిలీ చేయాలి : ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి




## డ్రగ్స్ కేసులో పెద్ద తలకాయలు
- రాడిసన్ హోటల్లో డ్రగ్స్ పట్టివేత

**జయభేరి, హైదరాబాద్, ఫిబ్రవరి 26**
గచ్చిబౌలి ర్యాడిసన్ బ్లూ హోటల్ లో డ్రగ్స్ వాడుతున్నట్లు సమాచారం వచ్చిందని.. అందుకే ఎస్ఓటీ పోలీసులు సోదాలు చేశారని సైబరాబాద్ పోలీస్ కమిషనర్ అవినాష్ మహంతి తెలిపారు. కొకైన్ పార్టీ వ్యవహారంలో మంజీరా గ్రూప్ డైరెక్టర్ జి. వివేకానందను అరెస్ట్ చేశామని చెప్పారు. అతనితో పాటు నిర్భయ్, కేదార్ లను అరెస్ట్ చేసినట్లు వెల్లడించారు. తాము నిర్వహించిన వైద్య పరీక్షల్లో ముగ్గురు కొకైన్ తీసుకున్నట్లు వైద్య పరీక్షల్లో తేలిందని చెప్పారు. ర్యాడిసన్ బ్లూ హోటల్ పై తాము కేసులు కూడా నమోదు చేస్తామని చెప్పారు. ఇక్కడి నిందితులకు సయ్యద్ అబ్బాస్ అనే వ్యక్తి డ్రగ్స్ అమ్మినట్లు తెలిసిందని సీపీ వివరించారు. అతని కోసం వెతుకుతున్నామని.. వారు డేటాని డిలీట్ చేసినా.. రీట్రైవ్

## ప్రియాంక గాంధీ పర్యటన రద్దు



**జయభేరి, హైదరాబాద్ ఫిబ్రవరి 26**
కాంగ్రెస్ అగ్రనేత ప్రియాంక గాంధీ తెలంగాణ పర్యటన రద్దు అయింది. ఈ నెల 27న చేవెళ్ల నియోజకవర్గంలో ప్రియాంక గాంధీ పర్యటన ఉండే. పర్యటనలో భాగంగా ప్రియాంక సమక్షంలో తెలంగాణ ప్రభుత్వం రెండు పథకాలను ప్రారంభించాలని నిర్ణయించింది. కానీ ఆమె పర్యటన రద్దు కావడంతో వర్చువల్ విధానంలో ఈ రెండు పథకాలను ప్రారంభించనున్నారు.రూ. 500లకు గ్యాస్ సిలిండ్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ స్కీమ్ను ప్రియాంక గాంధీ చేతుల మీదుగా ప్రారంభించాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించింది. ఈ క్రమంలో ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు సిద్ధం చేసుకుంది. కానీ అనివార్య కారణాల వల్ల ప్రియాంక పర్యటన రద్దు అయింది



## గ్యాస్ ధర చెల్లించాల్సిందే
- తర్వాత అకౌంట్ కు క్యాష్ బదిలీ

**జయభేరి, హైదరాబాద్, ఫిబ్రవరి 26**
మరో రెండు గ్యారెంటీలను అమలు చేసేందుకు రంగం సిద్ధం చేస్తోంది తెలంగాణ ప్రభుత్వం. 'మహాలక్ష్మీ' పథకంలో భాగంగా ఈ నెల 27వ తేదీన రూ. 500కే గ్యాస్ సిలిండర్ను ప్రారంభించనుంది. ఇందుకు సంబంధించిన కార్యాచరణ కూడా రూపొందిస్తోంది. ఈ స్కీంలోకి ఉజ్వల గ్యాస్ కనెక్షన్లు ఉన్న లబ్దిదారులను కూడా తీసుకొచ్చింది. ఈ క్రమంలోనే రాష్ట్ర పౌరసరఫరాల శాఖ కీలక ..మిగతాది 3 లో

# ధరణి పై త్వరలో శ్వేత పత్రం

- ధరణి పోర్టల్ ను పుర్తిగా ప్రక్షాళన చేస్తాం
- ధరణి దరఖాస్తుల పరిష్కారానికి
- మార్చి 1 నుంచి 7వ తేది వరకు సదస్సులు
- ఏడాదిలోపే రెండు లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తాం
- మార్చి 2న ఆరు వేల ఉద్యోగాలకు నోటిఫికేషన్
- ప్రాజెక్టుల రీ-డిజైన్ పేరుతో వేల కోట్ల దోపిడీ
- 80వేల బుక్ లు చదివిన మేధావి కట్టిన "మహాఅద్భుతం" కుప్పకూలుతోంది
- నిరుద్యోగ యువతి ప్రవళిక ఆత్మహత్యను అవహేళన చేసారు
- తెలంగాణ పునర్నిర్మాణంపై ఉస్మానియా యూనివర్సిటీలో జరిగిన సెమినార్ లో రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి
- ముప్పై ఏళ్ళ తర్వాత ఆర్ట్స్ కాలేజీ కి అధికార హోదాలో క్యాబినెట్ మంత్రి



2లో

# ఖల్ నాయక్.. కౌన్ ఆతా బై...
### అనే దేవ్ దే.. ఖేంగే...

- ఒకవైపు గత ప్రభుత్వం లో అక్రమ నిర్మాణాలకు పాల్పడ్డ అధికారులకు తగిన శిక్షలు
- ఇంకోవైపు రాజకీయ.. అధికారుల అండతో నిలబడుతున్న అక్రమ నిర్మాణాలు
- ఇదేందని ప్రశ్నించిన వారికి సమాధానాలు ఉండవు
- ఇక్కడ మరో ఖల్ నాయక్ పుట్టుకొచ్చి.. రౌడీ యిజాన్ని చెలాయిస్తున్నాడు
- ఎవ్వరు వస్తారు రానియ్!? చూసుకుందాం!? ఏం చేసుకుంటావో చేసుకోపో... అంటూ బెదిరింపులు

3లో




తెలంగాణ రాష్ట్ర మీడియా అకాడమీ చైర్మన్ గా నియమితులైన ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ అధ్యక్షుడు కె. శ్రీనివాస్ రెడ్డి ని కలిసి శుభాకాంక్షలు తెలిపిన తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘము రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విరహత్ అలీ, కార్యదర్శి శ్రీనివాస్, జిల్లా అధ్యక్షుడు కొంపల్లి శ్రీకాంత్ రెడ్డి జంగయ్య తదితరులు పాల్గొన్నారు.
-జయభేరి, హైదరాబాద్

ప్రభాత జయభేరి

▶▶ మొదటిపేజీ తరువాయి

## నిర్దేశిత లక్ష్యం మేరకు పన్నులు

పన్ను వసూళ్లలో నిర్దేశించిన వార్షిక లక్ష్యాన్ని అన్ని శాఖలు సాధించాలని ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి ఆదేశించారు. 202324 సంవత్సరానికి సంబంధించి వాణిజ్య పన్నులు, ఆబ్కారీ, రిజిస్ట్రేషన్లు, రవాణా, గనులు, భూగర్భ వనరుల శాఖ పన్ను వసూళ్లపై డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈరోజు సమీక్ష నిర్వహించారు. వాణిజ్య పన్నుల శాఖలో పన్ను లక్ష్యానికి, రాబడికి మధ్య వ్యత్యాసం ఎక్కువగా ఎందుకు ఉందని ముఖ్యమంత్రి ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వం గతేడాది వరకు జీఎస్టీ పరిహారం కింద రూ.4 వేల కోట్లకుపైగా చెల్లించేదని, దాని గడువు ముగియడంతో ఆ నిధులు రాకపోవడంతో రాబడిలో వ్యత్యాసం కనిపిస్తోందని అధికారులు తెలిపారు. పొరుగు రాష్ట్రాల నుంచి నాన్ డ్యూటీ పెయిడ్ లిక్కర్ రాష్ట్రంలోకి రాకుండా అడ్డుకోవాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. మద్యం సరఫరా, విక్రయాలకు సంబంధించిన లెక్కలు తేడాలు ఉంటున్నాయని, ఈ విషయంలో కఠినంగా వ్యవహరించాలని ఆయన సూచించారు. ప్రతి డిస్టలరీ వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. మద్యం సరఫరా వాహనాలకు జీపీఎస్ అమర్చి వాటిని ట్రాకింగ్ చేయాలని, బాటిల్ ట్రాకింగ్ సిస్టం ఉండాలని, మద్యం సరఫరా వాహనాలు వే బిల్లులు కచ్చితంగా ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. నాన్డ్యూటీ పెయిడ్ లిక్కర్తో పాటు గతంలో నమోదు చేసిన పలు కేసుల పురోగతిపై నివేదిక సమర్పించాలని సీఎం అధికారులను ఆదేశించారు. రిజిస్ట్రేషన్ల శాఖపై సమీక్ష సందర్భంలో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు, జిల్లా రిజిస్ట్రేషన్ కార్యాలయాలు అద్దె భవనాల్లో కొనసాగుతున్నాయని అధికారులు తెలిపారు. అదే సమయంలో తమ శాఖలోనూ అదే పరిస్థితి నెలకొందని వాణిజ్య పన్నుల శాఖ కమిషనర్ డాక్టర్ టి.కె. శ్రీదేవి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన ముఖ్యమంత్రి ఆదాయాన్ని తెచ్చే శాఖలకు సొంత భవనాలు లేకపోవడం సరికాదని, ప్రస్తుత అవసరాలకు అనుగుణంగా నూతన భవనాలు నిర్మించేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. అవసరాలకు అనుగుణంగా హైదరాబాద్తో పాటు జిల్లా కేంద్రాల్లో ఖాళీగా ఉన్న ప్రభుత్వ భవనాలను వినియోగించుకోవాలని సూచించారు. హైదరాబాద్తో పాటు నగరంలో పలు ప్రాంతాల్లో రహదారులపై కంకర కుప్పలుగా పోసి విక్రయిస్తున్నారని, అలా కాకుండా నగరంలో వివిధ ప్రదేశాల్లో ప్రభుత్వ స్థలాలను అందుకు వినియోగించాలని పేర్కొన్నారు. ఇసుక విక్రయాలపై సమగ్ర విధానం రూపొందించాలని ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి ఆదేశించారు. వే బిల్లులతో పాటు ఇసుక సరఫరా వాహనాలకు ట్రాకింగ్ ఉండాలని, అక్రమ రవాణాకు అవకాశం ఇవ్వవద్దని ముఖ్యమంత్రి సూచించారు. నిబంధనలు ఉల్లంఘించినందుకుగానూ పలు గనులపై గతంలో జరిమానాలు విధించారని, కేసులు నమోదు చేశారని ముఖ్యమంత్రి గుర్తు చేశారు. విధించిన జరిమానాలను వెంటనే వసూలు చేయాలని ఆదేశించారు. గతంలో జరిమానాలు విధించి తర్వాత వాటిని తగ్గించారని, అందుకు కారణాలు ఏమిటో తెలియజేయాలని, దానిపై నివేదిక సమర్పించాలని అధికారులకు ముఖ్యమంత్రి సూచించారు.

## ధరణి పై త్వరలో శ్వేత పత్రం

ఇరిగేషన్, ఆర్థిక, విద్యుత్ శాఖలపై విడుదల చేసినట్టుగానే త్వరలో ధరణి పై కూడా శ్వేత పత్రం విడుదల చేయబోతున్నామని రెవెన్యూ, హౌసింగ్, సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వెల్లడించారు. ఎంతో గొప్పగా చెప్పుతున్న ధరణి పోర్టల్ లో రైతులు, రైతు కూలీలకు ఉన్న ఐదు గుంటలు, పది గుంటలు భూమి కూడా సమస్యలోకి నెట్టబడిందన్నారు. ఆలోచన రహితంగా ధరణి ఏర్పాటు చేశారని విమర్శించారు. ప్రభుత్వ భూములను వారి సొంత భూములుగా మార్చుకోవడానికి ఒక కుట్రపూరితంగా ధరణిని ప్రవేశపెట్టారని విమర్శించారు. ధరణికి సంబంధించి గత ప్రభుత్వ పెద్దలు ఎన్ని వేల ఎకరాల ప్రభుత్వ భూములను కబ్జా చేసారో, ఎన్ని లక్షల కోట్ల ప్రజల సొత్తును కొల్లగొట్టారో త్వరలో ప్రజలముందు పెట్టబోతున్నామని తెలిపారు. భూరికార్డులకు శరాఘాతంగా పరిణమించిన ధరణి పోర్టల్ ను పూర్తిగా ప్రక్షాళన చేయబోతున్నామని తెలిపారు. ఉస్మానియా యూనివర్సిటీ సోషియాలజీ విభాగం సోమవారం ఉస్మానియా యూనివర్సిటీలో "తెలంగాణ పునర్నిర్మాణం" పై నిర్వహించిన సెమినార్ కు మంత్రి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. రాష్ట్రవ్యాప్తంగా రెవెన్యూశాఖ, ధరణికి సంబంధించి గత ప్రభుత్వంలో వచ్చిన 2.45 లక్షల దరఖాస్తులు పెండింగ్ లో ఉన్నాయని, వీటి పరిష్కారానికి మార్చి 1వ తేది నుండి 7వ తేది వరకు ఎమార్వో స్థాయిలో సదస్సులు నిర్వహిస్తున్నట్టు మంత్రి వెల్లడించారు.

ఆరు దశాబ్దాల తెలంగాణ ప్రజల చిరకాల స్వప్నాన్ని సోనియాగాంధీ నెరవేర్చారు. ఈ విషయాన్ని నేను చెప్పడం కాదు, అసెంబ్లీ లో అప్పటి ముఖ్యమంత్రి కేసిఆర్ కూడా ప్రకటించారని చెప్పారు. ఏ ఉద్దేశ్యంతో, ఏ లక్ష్యంతో సోనియాగాంధీ తెలంగాణ ఇచ్చారో గత తొమ్మిదిన్నర సంవత్సరాల్లో అవి నెరవేరలేదని అన్నారు. అరవై ఏళ్ళ ఆకాంక్షలకు భిన్నంగా వ్యహరించారు. గత పదేళ్ళలో తెలంగాణ రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించారు, తెలంగాణ అస్తిత్వాన్ని మంట కలిపారు. నీళ్ళు, నిధులు, నియామకాల విషయంలో ఉమ్మడి రాష్ట్రంలో కంటే కే.సి.ఆర్. పాలనలో తీరని నష్టం జరిగిందని ఆందోళన వ్యక్తం చేసారు. ముఖ్యంగా ఉద్యోగ నియామకాల విషయంలో అశ్రద్ధ వహించారని, చిత్తశుద్ధిగా వ్యవహరించలేదని, నిరుద్యోగ కుటుంబాలతో చెలగాటం ఆడారని విమర్శించారు. నిరుద్యోగ యువతి ప్రవళిక ఆత్మహత్య చేసుకుంటే, ఒక క్యాబినెట్ మంత్రి అవహేళనగా మాట్లాడారు. అప్పటి ప్రభుత్వ విధానాలతో స్వార్థంకోసం టీఎస్పీఎస్సి పేపర్ లీకేజీలతో నిరుద్యోగ కుటుంబాలు ఆర్థికంగా చితికిపోయాయని అన్నారు. ఏడాదిలో రాష్ట్రంలో ఖాళీగా ఉన్న రెండు లక్షల ఉద్యోగాలను, భర్తీ చేస్తామని ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాన్ని ఏడాదిలోపే అమలు చేసి తీరుతామని స్పష్టం చేశారు. ఇప్పటికే 23వేల ఉద్యోగాలను భర్తీ చేసామని, మార్చి 2వ తేదిన వివిధ విభాగాలకు సంబంధించి ఆరువేల ఉద్యోగాలకు నోటిఫికేషన్ విడుదల చేయబోతున్నామని ప్రకటించారు. నీళ్ళ విషయానికొస్తే ఆంధ్రప్రదేశ్ కు మంచి జరిగేల నిర్ణయాలు తీస్కున్నారని విమర్శించారు. గత ప్రభుత్వ పెద్దలు 80వేల పుస్తకాలు చదివానని, తానే ఇంజనీర్ ను, తానే తాపీ మేస్త్రి ని, తానే ఒక డిజైనర్ ను అంటూ ప్రపంచ అద్భుతం కాళేశ్వరం ప్రాజెక్టును వేగంగా నిర్మించానని ప్రచారం చేసుకున్న ఆ పెద్దమనిషి కాళేశ్వరం పరిస్థితి ఏమిటో చెప్పాలని ప్రశ్నించారు. లక్ష కోట్లు ఖర్చు చేసి నిర్మించిన ప్రపంచ అద్భుతం నేడు కుప్పకూలిపోతుందని ఆందోళన వ్యక్తం చేసారు. గత ప్రభుత్వ అవినీతికి కాళేశ్వరం ఒక నిదర్శనం అన్నారు.

## డ్రగ్స్ కేసులో పెద్ద తలకాయలు


చేసేందుకు ప్రయత్నిస్తున్నామని చెప్పారు.పట్టుబడిన వారిలో వివేకానంద మంజీర గ్రూప్ కి డైరెక్టర్ గా ఉన్నాడని సీపీ చెప్పారు. ఇంటికి వెళ్లిన సమయంలో పోలీసులకు విచారణకు సహకరించకుండా కొంత ఇబ్బంది పెట్టారని అన్నారు. డ్రగ్స్ టెస్ట్ లో వివేకానందతో పాటు నిర్భయ్, కేదార్ కు కూడా పాజిటివ్ వచ్చిందని అన్నారు. వివేక్ కు యూరిన్ టెస్ట్ చేయించగా.. కొకైన్ తీసుకున్నట్లు రిపోర్ట్ వచ్చిందని వివరించారు. మొత్తం ఈ పార్టీలో 10 మంది ఉన్నట్లు గుర్తించామని సీపీ వెల్లడించారు. వివేకానంద, నిర్భయ్, కేదార్ పై 121b 27, NDPS యాక్ట్ కింద కేసులు నమోదు చేశామని వివరించారు. వారు డ్రగ్స్ ద్వారా సంపాదించినట్లు అనుమానిస్తున్నామని.. ఆ ఆస్తులను కూడా తాము అటాచ్ చేస్తున్నామని సీపీ అవినాష్ మహంతి తెలిపారు.

## రష్యా దాడి..

రష్యా తప్పుడు సమాచారం ఇస్తోందని, అందుకే మృతి చెందిన ఉక్రెయిన్ సైనికుల సంఖ్యను ప్రకటించినట్లు జెలెన్స్కీ చెప్పారు. తాజా యుద్ధంలో ఇప్పటి వరకు 31000 మంది ఉక్రెయిన్ సైనికులు చనిపోయారని, మూడు లక్షలో లేక లక్షన్నరో కాదు అని ఆయన అన్నారు. పుతిన్ బృందం చెబుతున్నది నిజం కాదు అని, కానీ తమకు జరిగిన నష్టం తీవ్రమైందే అని ఆయన అన్నారు.యుద్ధంలో సాధారణ పౌరులు చనిపోయిన సంఖ్యను ఆయన వెల్లడించలేదు. కానీ రష్యా ఆక్రమిత ఉక్రెయిన్ భూభాగంలో వేల సంఖ్యలో పౌరులు మృతిచెందినట్లు భావిస్తున్నామని అన్నారు. హత్యకు గురైనవారు, వేధింపులకు గురైనవారు, డిపోర్టేషన్కు గురైనవారి సంఖ్య తెలియదన్నారు. రష్యా దాడిలో సుమారు 70 వేల మంది ఉక్రెయిన్ సైనికులు మృతిచెందినట్లు గత ఆగస్టులో అమెరికా తెలిపింది. సుమారు లక్షా 20 వేల మంది గాయపడి ఉంటారని పేర్కొన్నది. అయితే ఈ యుద్ధంలో రష్యాకు చెందిన 1,80,000 మంది సైనికులు మృతిచెందారని జెలెన్స్కీ తెలిపారు. వేల సంఖ్యలో రష్యన్లు గాయపడినట్లు ఆయన చెప్పారు.రష్యా సైన్యంలో ఉన్న 45 వేల మంది మృతిచెంది ఉంటారని, వారికి సంబంధించిన వివరాలను ఓ వెబ్సైట్లో పొందుపరిచినట్లు ఓ మీడియా ద్వారా తెలుస్తోంది. రష్యా సైనికుల మృతిపై బ్రిటన్ రక్షణశాఖ కూడా ఓ ప్రకటన చేసింది. సుమారు మూడున్నర లక్షల మంది రష్యా సైనికులు ప్రాణాలు కోల్పోయి ఉంటారని బ్రిటన్ వెల్లడించింది.

# అక్కడ... సీటు త్యాగాలకు సిద్ధమా..
# రణమా!? శరణమా!?

**తెలంగాణలో శాసనసభ ఎన్నికలు జరిగి మూడు నెలలు పూర్తికాలేదు. అంతలోనే కంటోన్మెంట్ ఎమ్మెల్యే అకస్మాత్తుగా ప్రమాదంలో మరణించడం అక్కడ ఉప ఎన్నికకు తెర లేపుతోంది. ఈ నేపథ్యంలో త్యాగాలకు సిద్ధమా? పోటీ తత్వమా? అనే అంశం మళ్లీ రాజకీయ రణరంగంలో వాడి వేడి చర్చ జరుగుతుంది. ఇదే విషయంపై 'జయభేరి' అందిస్తున్న కౌంటర్ విత్ కడారి శ్రీనివాస్ రాజకీయ సమగ్ర విశ్లేషణ....**




**జయభేరి, హైదరాబాద్ :**

ఒకవైపు పార్లమెంట్ ఎన్నికలు తీసుకొస్తుంటే మరోవైపు శాసనసభ ఎన్నికలు జరిగి మూడు నెలలు కాకముందే మరో ఉప ఎన్నిక తెలంగాణ రాష్ట్రంలో కంటోన్మెంట్ నియోజకవర్గంలో లాస్య నందిత అకస్మాత్తుగా మరణించడం డిఆర్ఎస్ పార్టీకి తీరని లోటుగా సంభవిస్తుంది. ఈ నేపథ్యంలో కంటోన్మెంట్ సీటును త్యాగాలకు సిద్ధం చేస్తుందా లేదంటే కచ్చితంగా పోటీ కి దిగుతుందా అనే విషయంపై సర్వత్ర ఆసక్తి నెలకొంటుంది. నిజానికి గత పది హేళ్ళ అధికారంలో కేసీఆర్ ప్రభుత్వం త్యాగాలకు సిద్ధం లేకుండా కచ్చితంగా ఎన్నికలు నిర్వహిస్తూ తన సమాధిని తానే తీసుకున్నట్టుగా కనిపిస్తోంది.

కంటోన్మెంట్ నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థిని ఈ రాష్ట్ర ప్రభుత్వం నిలబెడుతుందా లేదా అనే విషయాన్ని ఇంకా ఎటు తేల్చుకోకపోయినా ఉపఎన్నికకు పిలుపు వస్తే కనుక కచ్చితంగా కాంగ్రెస్ అభ్యర్థిని కంటోన్మెంట్ నియోజకవర్గంలో పెట్టే యోజన లో ఉంది. గత పది ఏళ్ల ప్రభుత్వంలో టిఆర్ఎస్ పార్టీ సిట్టింగ్ ఎమ్మెల్యేలు చనిపోతే అభ్యర్థులను బరిలోకి దించిన చరిత్రకు పునాది వేసింది కేసీఆర్ ప్రభుత్వం. గత ప్రభుత్వంలో సిట్టింగ్ ఎమ్మెల్యేలు చనిపోయిన నేపథ్యంలో ఏకగ్రీవానికి ఒప్పుకోవాలని ప్రత్యర్థులను కోరిన కేసీఆర్ ప్రభుత్వం ఒప్పుకోలేదు కచ్చితంగా పోటీ చేసి అభ్యర్థులను గెలిపించుకుంది. దీంతో కాంగ్రెస్ ప్రభుత్వం కూడా కంటోన్మెంట్ నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థిని దించాలని యోజనలో గట్టిగా పట్టుబట్టి కూర్చుంది. ఎందుకంటే నీవు నేర్పిన విద్య కదా గురువా అన్నట్టుగా ఉంది ఈ ఉపాయాన్నిక తీరు చూస్తే...

**అకస్మాత్తుగా గత పది ఏళ్లలో సిట్టింగ్ ఎమ్మెల్యేలు చనిపోతే ఖచ్చితంగా పోటీ చేసే ఆచారానికి బిఆర్ఎస్ ప్రభుత్వమే పునాది వేసింది అంటూ కాంగ్రెస్ పార్టీ నేతలు చురకలు అంటిస్తున్నారు. ఈ నేపథ్యంలో ప్రస్తుతం తెలంగాణ శాసనసభలో కాంగ్రెస్ ఎమ్మెల్యేలు 64 మంది ఉండడంతో కాంగ్రెస్ అభ్యర్థిని కంటోన్మెంట్ నియోజకవర్గంలో గెలుపొందించి ఆ సంఖ్యను పెంచుకోవాలని ఆలోచిస్తుంది కాంగ్రెస్ పార్టీ. వాస్తవానికి సిట్టింగ్ ఎమ్మెల్యేలు ఆకస్మాత్తుగా చనిపోతే ఆరు నెలల్లో గనక చనిపోతే కచ్చితంగా ఎన్నికలు నిర్వహించాల్సిందే... కానీ సిట్టింగ్ ఎమ్మెల్యే ప్రస్తుతం ఆకస్మికంగా మరణించడం కనీసం మూడు నెలలు కూడా నిండకపోవడంతో కంటోన్మెంట్ నియోజకవర్గంలో ఉప ఎన్నిక జరుగుతుందా లేదా అనే విషయంపై తెలంగాణ రాష్ట్రంలో వాడి వేడి చేర్చ రగులుకుంటూనే ఉంది. ఒకవేళ ఉప ఎన్నికకు నోటిఫికేషన్ వస్తే కాంగ్రెస్ పార్టీ ఎవరిని నియమించాలి అనే సందిగ్ధంలో కసరత్తులు మొదలు పెడుతుంది.**

గతంలో బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు 2007లో ఈ జనార్ధన్ రెడ్డి అకస్మాత్తుగా మృతి చెందడంతో త్యాగాలకు సిద్ధపడని నాటి టిఆర్ఎస్ పార్టీ ఎన్నికలు నిర్వహించింది. అలాగే 2017లో నారాయణఖేడ్ సిట్టింగ్ ఎమ్మెల్యే పటోళ్ల కృష్ణారెడ్డి ఆకస్మికంగా మృత్యువాత పడడంతో అప్పుడు త్యాగానికి సిద్ధపడకుండా టిఆర్ఎస్ పార్టీ మళ్లీ ఉప ఎన్నికలు నిర్వహించింది. అలాగే 2016లో పాలేరు నియోజకవర్గంలో పాలేరు సిట్టింగ్ ఎమ్మెల్యే రామ్ రెడ్డి వెంకట్ రెడ్డి మృతి చెందడంతో అక్కడ కూడా ఉప ఎన్నిక నిర్వహించింది కేసీఆర్ ప్రభుత్వం. సాధారణంగా పార్టీలకతీతంగా ఆ నియోజకవర్గంలో సిట్టింగ్ ఎమ్మెల్యేలు చనిపోతే ఆకస్మికంగా మృతి చెందితే రాజకీయ పార్టీలు ఆ కుటుంబం నుంచి వారసులకు ఏకగ్రీవంగా తీర్మానం చేస్తుంది. కాని టిఆర్ఎస్ ప్రభుత్వం అలాంటి ఆచారానికి పులిస్టాప్ పెట్టేసింది. త్యాగానికి సిద్ధపడి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించడంలో కీలకపాత్ర పోషించామని చెప్పుకుంటున్న కేసీఆర్ ప్రభుత్వం సిట్టింగ్ ఎమ్మెల్యేలు చనిపోతే కనీసం కనికరం లేకుండా మొండివైఖరి ప్రదర్శించి తెలంగాణ చరిత్రకు తలవొంపులు తెచ్చి పెట్టింది అని తెలంగాణ ప్రజలకు అర్థమయ్యేలా కాంగ్రెస్ ప్రభుత్వం విభిన్న పథకాలను రచిస్తోంది..

ఈ నేపథ్యంలో కంటోన్మెంట్ ఎమ్మెల్యే లాస్య నందిత ఆకస్మిక మృతి ఇప్పుడు ఆ నియోజకవర్గంలో ఉప ఎన్నికకు తెరతీస్తుండడంతో ఇక్కడ టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిని ఏకగ్రీవంగా ఎన్నుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతుందా లేదంటే ఎన్నికల్లో పోటీ చేసి తమ సత్తాను నిరూపించుకోవాల్సి ఉంటుందా అనే ఆలోచనలకు పునాది వేస్తుందో లేదో అది కేసీఆర్ ఆలోచించుకోవాలి... ఇప్పటికే లోక్సభ ఎన్నికలకు ఎన్నికల షెడ్యూల్ నోటిఫికేషన్ విడుదల చేసిందన్న సంకేతాలు వినిపిస్తుండడంతో పార్లమెంటు ఎన్నికలతో పాటు కంటోన్మెంట్లో ఉప ఎన్నిక కూడా రంగం సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది.

అయితే ఇప్పటికిప్పుడు కంటోన్మెంట్ ఎమ్మెల్యే ఆకస్మిక మృతి చెంది ఉప ఎన్నిక పెట్టాలని ఆలోచన స్పీకర్ నుంచి రాష్ట్ర సీఈవోకు ఇంతవరకు అందకపోవడం, అక్కడి నుంచి కేంద్ర కార్యాలయానికి తెలంగాణలో కంటోన్మెంట్ ఎమ్మెల్యే సీటు ఖాళీ ఉందంటూ అధికారికంగా తెలుపకపోవడం, కొంత ఆలస్యం జరుగుతుండడం ఒకవైపు ఉంటే, రాష్ట్ర శాసనసభ స్పీకర్ అధికారికంగా కంటోన్మెంట్ సీటు ఖాళీ ఉందంటూ తెలియజేస్తూ కేంద్ర కార్యాలయానికి పంపే కార్యక్రమంలో త్వరితగతిన పనులు పూర్తి చేస్తున్నట్టుగా తెలుస్తోంది. అలా కేంద్ర కార్యాలయానికి అధికారికంగా రాష్ట్ర ప్రభుత్వం పంపిస్తే కనుక వెంటనే ఉపఎన్నికకు కేంద్ర కార్యాలయం నోటిఫికేషన్ విడుదల చేసే అవకాశం ఉంటుంది.

మొత్తానికి త్యాగాల పేరుతో తెలంగాణ రాష్ట్రానికి మేమే ప్రాణాలర్పించి అడ్డుపడి తెలంగాణ సాధించుకుందాం అని చెప్పిన టిఆర్ఎస్ పార్టీ గత పది ఏళ్లలో సిట్టింగ్ ఎమ్మెల్యేలు చనిపోతే కనీసం కనికరం చూడకుండా ఏకగ్రీవానికి ఆనాడు ప్రత్యర్థి స్థానంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ కోరిన వినకుండా సిట్టింగ్ ఎమ్మెల్యేలు మరణించిన ఆ నియోజకవర్గంలో ఉప ఎన్నికల నిర్వహించి తన పంతాన్ని నెగ్గించుకున్న టిఆర్ఎస్ పార్టీకి ఇప్పుడు చరిత్ర పునరావృతం అవుతుంది అనే చారిత్రక సత్యానికి టిఆర్ఎస్ పార్టీ బలి కాక తప్పడం లేదు. ఏది ఏమైనా తాను తీసుకున్న సమాధిలోనే టీఆర్ఎస్ పార్టీ తానే పడుతుండడం సర్వత్ర ఈ పాపం టిఆర్ఎస్దే అంటూ ప్రజలు గుసగుసలు పెట్టుకుంటున్నారు. ఇప్పటికైనా టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రభుత్వాన్ని ఏకగ్రీవం చేయాలని కోరుకుంటుందా!? మొండిగా కంటోన్మెంట్ నియోజకవర్గంలో ఎన్నికలకు సిద్ధమవుతుందా వేచి చూడాల్సిందే....



**... కడారి శ్రీనివాస్**
కాలమిస్ట్, సీనియర్ జర్నలిస్ట్, కవి, రచయిత

# ఆర్టీసీ విలీనం ఎప్పుడూ

**జయభేరి, హైదరాబాద్, ఫిబ్రవరి 26**

గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనంచేస్తామని ప్రకటించింది. అందుకు సంబంధించి చర్యలు చేపట్టింది. కానీ అంతలోనే ఎన్నికలు జరిగి రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. ఈ క్రమంలో ఆర్టీసిని ప్రభుత్వంలో విలీనం చేసే 'అపాయింటెడ్ డే' అమలు చేయడంపై మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి కి బహిరంగ లేఖ రాశారు. పెరిగిన రద్దీకి అనుగుణంగా కొత్త బస్సుల కొనుగోలు, 2013 పీఆర్సీ బాండ్స్ పేమెంట్ చెల్లించడంపై లేఖలో హరీష్ రావు ప్రస్తావించారు.

**హరీష్ రావు రాసిన లేఖలో ఏం ప్రస్తావించారంటే..**

'కార్మికులు, ఉద్యోగుల భద్రత, సంస్థ ఆర్థిక పరిస్థితిని దృష్టిలో పెట్టుకుని తెలంగాణ ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసేందుకు వీలుగా బి.ఆర్.ఎస్. ప్రభుత్వం అసెంబ్లీలో బిల్లు ప్రవేశపెట్టి, ఆమోదింప చేయడం తెలిసిందే. గత ఏడాది చివరి అసెంబ్లీ సమావేశాల్లో ఆమోదించిన ఆర్టీసీ విలీన బిల్లును కొన్ని వివరణలు కోరుతూ, గవర్నర్ తమిళిసై మొదట ఆమోదించలేదు. తర్వాత రాష్ట్ర ప్రభుత్వం వివరణ ఇవ్వడంతో పాటు, ఆర్టీసీ కార్మికులతో కలిసి తెచ్చిన వత్తిడి ఫలితంగా గవర్నర్ బిల్లును ఆమోదించారు. శాసనసభ, గవర్నర్ ఆమోదించిన బిల్లును అమలు చేసే 'అపాయింటెడ్ డే' మాత్రమే మిగిలి ఉంది. ఎన్నికల కోడ్ రావడంతో మా ప్రభుత్వం విలీన నిర్ణయాన్ని అమలు చేసే 'అపాయింటెడ్ డే' నిర్వహించలేకపోయింది. ఎన్నికలు పూర్తయిన వెంటనే 'అపాయింటెడ్ డే' అమలు చేస్తామని బి.ఆర్.ఎస్. నాడు స్పష్టం చేసింది. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మానిఫెస్టోలో కూడా ప్రభుత్వం ఏర్పడిన వెంటనే విలీన బిల్లును అమలు చేసి, ఆర్టీసీని ప్రభుత్వంలో కలుపుతామని, కార్మికులకు ప్రభుత్వమే జీతాలు చెల్లిస్తుందని ఇచ్చిన హామీని నెరవేర్చాలని' బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్‌రావు ఓ లేఖ ద్వారా సీఎం రేవంత్ దృష్టికి తీసుకొచ్చారు.



'రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడి రెండున్నర నెలలు దాటినా, ఇంత వరకు ప్రభుత్వంలో ఆర్టీసీ విలీనానికి సంబంధించిన 'అపాయింటెడ్ డే' ప్రకటించలేదనే విషయాన్ని మీ దృష్టికి తెస్తున్నాను. వాస్తవంగా ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం పథకం ప్రారంభించిన నాడే, ఆర్టీసీ విలీనానికి సంబంధించిన జీవో విడుదల చేస్తారని కార్మికులు, ఉద్యోగులు ఆశించారు. కానీ నేటి వరకు విలీనానికి సంబంధించి ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోలేదు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పథకం ప్రవేశ పెట్టిన తర్వాత ఆర్టీసీ ఉద్యోగులు, కార్మికులు ముఖ్యంగా మహిళా కండక్టర్లపై పనిభారం చాలా పెరిగింది. బస్సుల్లో ఎక్కువ మంది మహిళలు ఉండడంతో ఓవర్ లోడ్ వెహికిల్ నడపలేక డ్రైవర్లు, కిక్కిరిసిన బస్సుల్లో కలియ తిరుగుతూ టికెట్లు ఇవ్వడానికి కండక్టర్లు ఎంతో శ్రమించాల్సి వస్తున్నది.

డ్రైవర్లు ఎక్కువ గంటలు పనిచేయాల్సి వస్తున్నది. వారి అదనపు శ్రమను దృష్టిలో పెట్టుకుని అయినా వెంటనే 'అపాయింటెడ్ డే'ని ప్రకటించి, విలీన జీవో విడుదల చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాను. కనీసం మార్చి నెల నుంచైనా ఆర్టీసీ ఉద్యోగులకు ప్రభుత్వ ఖజానా నుంచి వేతనాలు చెల్లించాలని' తన లేఖ ద్వారా తెలంగాణ ప్రభుత్వాన్ని హరీష్ రావు కోరారు. ప్రయాణీకుల అవసరాలను దృష్టిలో పెట్టుకుని బి.ఆర్.ఎస్. ప్రభుత్వం 1000 డీజిల్ బస్సులను కొనుగోలు చేయడంతో పాటు, 500 ఎలక్ట్రిక్ బస్సులను కిరాయికి కూడా తెప్పించిందన్నారు. వాటిని కూడా మీరే ఇటీవల ప్రారంభించారు. పెరిగిన మహిళల రద్దీని దృష్టిలో పెట్టుకుని మరో 2000 బస్సులను అదనంగా కొనుగోలు చేయాలని కోరారు. 2013లో జారీ చేసిన పీఆర్సీ బాండ్స్ కు పేమెంటు చేస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిందన్నారు. మీరు చెప్పిన విధ్ధంగానే బాండ్స్ కు అనుగుణంగా నగదు చెల్లింపులు చేయాలని హరీష్ రావు కోరారు. అదనపు బస్సులు సమకూర్చే విషయంలో, పీఆర్సీ బాండ్స్ చెల్లించే విషయంలో మీరే స్వయంగా చొరవ చూపగలరని సీఎం రేవంత్ రెడ్డికి తాజా లేఖ ద్వారా మాజీ మంత్రి హరీష్ రావు విన్నవించారు..

# రైతులు రాజు చేసే దిశగా అడుగులు పడ్డాయి

- రోబో బ్యాంక్, బేర్(Beyer) కంపెనీ ఇరువురు రైతులకు భరోసా ఇవ్వనున్నారు
- 600 రూపాయలకే డ్రోన్ తో పంటకు మందులు చల్లే దిశగా అడుగులు ముందుకు సాగుతున్నాయి.
- అంతేకాకుండా నాణ్యమైన విత్తనాలు అందే విధంగా ఏర్పాటు చేస్తున్న సొసైటీ.

**జయభేరి, శామీర్ పేట్ :**

మేడ్చల్ జిల్లా శామీర్ పేట్ మండల కేంద్రము లోని రైతు సేవ సహకార సంఘంలో రైతుల ఎదుగుదల కోసం కేంద్ర ప్రభుత్వం సంచలనమైన నిర్ణయం తీసుకొని రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వారికి అండగా నిలిచేందుకు నేదర్లాండ్ దేశానికి చెందిన రోబో బ్యాంక్ వల్ల ప్రతి రాష్ట్రంలో రైతులకు రుణాలు పొందే దిశగా తెలంగాణ రాష్ట్ర సహకార అపెక్స్ బ్యాంక్ (టెస్కాబ్) వారి ఆధ్వర్యంలో రైతులకు ఎవరికి ఎలాంటి ఇబ్బందిగా జరగకుండా ప్రతిదీ ఆన్లైన్లో ఎంట్రీ చేసి చేయడం జరుగుతుందని తెలియజేశారు. అలాగే రైతులకు బేయర్ కంపెనీ నాణ్యమైన విత్తనాలు ఎరువులు రైతులకు అందించే విధంగా తోడ్పాటు





చేసేలా కేంద్ర ప్రభుత్వం రైతుల వద్దకే తీసుకువచ్చింది. అలాగే ప్రతి రైతు మాస్టర్ కార్డ్ పొందుకొని పండించిన పంటను అమ్ముకోవాలన్న ఎరువులు కానీ విత్తనాలు కొనాలన్న వారికి మాస్టర్ కార్డ్ ఏర్పాటు చేసి ప్రతిదీ హైలీ సెక్యూరిటీ ఉండే విధంగా రైతులకు ఎక్కడ కూడా ఎలాంటి అన్యాయం జరగకుండా ఇంకెలా రైతు పంటను పండించి అధిక లాభాలు పొందుకునే దిశగా ఎల్లప్పుడూ మా సహాయ సహకారాలు ఉంటాయని సొసైటీ యాజమాన్యం రైతులకు భరోసానిస్తూ అలాగే పంటకు మందు చల్లేందుకు ఎంత ఇబ్బందులు పడుతున్నారో అలాంటి ఇబ్బందులు ఏమీ లేకుండా రైతులకు సులభతరంగా ఉండేలా డ్రోన్ తో మందులు చల్లే విధంగా ఒక యూనిట్ ను ఏర్పాటు చేశారు అది కూడా రైతులకు అతి తక్కువ ఖర్చు 600 రూపాయలకు ఎకరానికి మందు ఏడు నిమిషాలలో పూర్తి చేసుకుంటుంది అలాగే పండించిన పంటను రైతులు అధికంగా దిగుబడి చేసుకునేలా ప్రతి దినం రైతులకు అండగా నిలుస్తుంది మా సొసైటీ అని తెలియజేశాడు FSCS చైర్మన్ & డీసీఎంఎస్ వైస్ చైర్మన్ మధుకర్ రెడ్డి తెలియజేశారు.



## రైల్వే బ్రిడ్జికి శంకుస్థాపన

- ఎమ్మెల్యే బండారి లక్ష్మా రెడ్డి

**జయభేరి, ఉప్పల్ :**

అమృత్ భారత్ రైల్వే బ్రిడ్జి ప్రారంబోత్సవ కార్యక్రమం లో పాల్గొన్న ఎమ్మెల్యే బండారి లక్ష్మా రెడ్డి. చర్లపల్లి డివిజన్ అమృత్ భారత్ కార్యక్రమం లో భాగముగా 554 రైల్వే స్టేషన్ ల పునరాభివృద్ధికి, 1500 రోడ్ ఓవర్ బ్రిడ్జిల శంకుస్థాపన కార్యక్రమం దేశ ప్రధాని నరేంద్రమోది చేపట్టారు. అందులో భాగంగ సోమవారం పెద్ద చర్లపల్లి నుంచి చెంగిచెర్ల వైపు వెళ్లే రహదారిపై రైల్వే బ్రిడ్జి శంకుస్థాపన కార్యక్రమం ఎమ్మెల్యే బండారి లక్ష్మా రెడ్డి చెతులమీదగా ప్రారంభమయింది. ఈ కార్యక్రమం లో మాజీ ఎమ్మెల్యే NVSS ప్రభాకర్, చర్లపల్లి డివిజన్ స్థానిక కార్పొరేటర్ బొంతు శ్రీదేవి, మల్లాపుర్ కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి, హోసింగ్ బోర్డు కార్పొరేటర్ ప్రభుదాస్, నాచారం కార్పొరేటర్ శాంతి సాయిజేన్ శేకర్, చిలకానగర్ కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్, రామాంతపూర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ గంథం జోత్స్నా నాగేశ్వరావు ఆలాగే బిఆర్ఎస్ ముక్య నాయకులు, నాయకురాలు, కార్యకర్తలు తదితరులు పాల్గోన్నారు.

## 'కలాపకర్షణ' పూజా కార్యక్రమము



**జయభేరి, ఉప్పల్ :**

చిల్కానగర్ డివిజన్ లో ని శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయం, NGRI గేట్, ఉప్పల్ నందు స్వామివారి గర్భాలయము రాతిచే పునః నిర్మాణము నిమిత్తము సోమవారం ఉదయం 9 గంటలకు 'కలాపకర్షణ' పూజా కార్యక్రమము జరుపనైనది. ఇట్టి కార్యక్రమంలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, చిల్కనగర్ కార్పొరేటర్ శ్రీమతి బన్నాల గీత ప్రవీన్ ముదిరాజ్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు గంధం నాగేశ్వర్ రావు, నవీన్ , ఆలయ చైర్మన్ కట్ట నాగయ్య , ఈ.వో భాగ్యలక్ష్మి, ధర్మకర్తలు శ్రీ ఎం వేణుగోపాల్ రెడ్డి గారు, నాయబ్ వెంకటేశ్వరరావు, సంతోష్ కుమార్ నంద, చంచల శ్రీనివాస్, గరిక రాజేశ్వరి, జంపని బాలకృష్ణ, ఫౌండర్ ట్రస్టీలు Y.లక్ష్మీనారాయణ, K. నరసింహులు, A.వెంకటరెడ్డి, M. అంజయ్య, అర్చకులు రవీంద్ర శర్మ ,సంతోష్ శర్మ, ఆలయ ఇంచార్జ్ పి.శ్రీకాంత్, భక్తులు పాల్గొన్నారు. పూజల అనంతరం గర్భాలయం పునః నిర్మాణము పూర్తి అగువరకు దర్శనములు నిలిపివేయబడును అని తెలుపుచున్నాము.



## విప్లవ పార్టీల ఐక్యత బహిరంగ సభను జయప్రదం చేయండి

**జయభేరి, టేకులపల్లి :**

ఈ నెల 26న సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా. మాస్ లైన్ ముఖ్య కార్యకర్తల సమావేశం టేకులపల్లి లో జరిగింది. ఈ సమావేశానికి ఉద్దేశించి. సిపిఐ ఎంఎల్ ప్రజాపందా, మండల కార్యదర్శి ధర్మపురి వీర బ్రహ్మాచారి, ఐఎఫ్టియు జిల్లా నాయకులు జరుపుల సుందర్ మాట్లాడుతూ, మార్చి మూడో తారీఖున. ఖమ్మంలో జరుగు భారీ ప్రదర్శన బహిరంగ సభకు ప్రజల్ని అధిక సంఖ్యలో కదలించాలని. అన్నారు.సిపిఐ ఎంఎల్ ప్రజా పందా పార్టీ. భూమి సమస్యలపై నిరుద్యోగ సమస్యలపై వ్యవసాయ కూలీల సమస్యలపై ఆదివాసి, దళిత, వెనుకబడిన మైనారిటీ, వర్గాలపై జరిగే దోపిడీ అణచివేతకు వ్యతిరేకంగా పోరాడుతుందని. మహిళలు. యువకులు, విద్యార్థులు ఇతర అన్ని వర్గాల. ప్రజల కోసం పనిచేస్తుందని. కేంద్ర రాష్ట్ర పాలకుల ప్రజా వ్యతిరేక విధానాలపై. నిరంకుశ విధానాలపై, ఎన్నో పోరాటాలు నిర్వహించింది , నిర్వహిస్తుందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో, సిపిఐ ఎంఎల్ ప్రజాపందా, మండల నాయకులు ఏనుటి నాగయ్య , పాల్య సీతారాములు, ఆటో మోటార్ వర్కర్స్ యూనియన్ ఐఎఫ్టియు.మండల అధ్యక్షులు, లాకావత్ నరేష్, బానోతు కృష్ణంరాజు, పోలె బోయిన, ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## ఖల్ నాయక్.. కౌన్ ఆతా బై... అనే దేవ్ దే.. ఖేంగే...



నాగారం మున్సిపాలిటీలో అక్రమ నిర్మాణాలకు నెలవుగా మారిపోతుంది.. ఒకవైపు గత ప్రభుత్వం లో అక్రమ నిర్మాణాలకు పాల్పడ్డ అధికారులకు తగిన శిక్షలు పడుతున్న ఇంకోవైపు రాజకీయ అండ దండలు చూసుకుని మునిసిపల్ అధికారులు చైర్మన్లు అండగా నిలబడుతూ అక్రమ నిర్మాణాలకు దారులు తెరుస్తున్నారు. ఇదేందని ప్రశ్నించిన వారికి సమాధానాలు ఉండవు.. ఏం చేసుకుంటావో చేసుకో పో..? అని వక్ర బుద్ధి పోకడలు... నాగారం మున్సిపాలిటీలో జోరుగా నిర్మాణాలవుతున్నాయి... ఒకవైపు అక్రమ నిర్మాణాలు, ఇంకోవైపు రియల్ ఎస్టేట్ దందాలు జోరుగా కొనసాగుతున్న పర్మిషన్లు లేకుండా ఇష్టారీతిగా అక్రమ కట్టడాలను కడుతున్న పట్టించుకోని మునిసిపల్ అధికారులను ఏమనాలో మీరే ఆలోచించుకోండి... ఖల్ నాయక సినిమాలో హీరో చేస్తే... ఇక్కడ మరో ఖల్ నాయక్ పుట్టుకొచ్చి రౌడీ యుజాన్ని చెలాయిస్తున్నాడు... ఎవ్వరు వస్తారు రానియ్!? చూసుకుందాం!? ఏం చేసుకుంటావో చేసుకోపో... అంటూ అధికారులకు ఇటు ఇంటి ఓనర్ ను బెదిరింపు ధోరణికి దిగుతున్న సాక్షాత్ నాగారం మున్సిపల్ కమిషనర్ కు కంప్లైంట్ అందించిన, ఏం చేయలేని నిస్సహాయ స్థితిలో నాగారం మున్సిపల్ కార్పొరేషన్ పనిచేస్తుంది అంటే సిగ్గుపడాలో..! తల దించుకోవాలో ఏమనాలో అర్థం కావటం లేదని స్థానిక ఇంటి యజమాని తన ఆవేదనను వెలగక్కుతున్నాడు.

**జయభేరి, నాగారం :**

ఇక వివరాల్లో కెళితే... నాగారం మున్సిపాలిటీ నాగారం మెయిన్ రోడ్డు ఆవేశ రెస్టారెంట్ పక్కన ఉన్న ఇదిగో....71/2 అంతస్థుల ఈ పెద్ద బిల్డింగు అక్రమ నిర్మాణానికి అడ్డంగా మారిపోతుంది... మునిసిపల్ పర్మిషన్ అక్కర్లేదు!? మునిసిపల్ అధికారులు ఇటువైపు చూడరు? ఎవరు ఏం చేసుకుంటారో పోండి...? అనే రీతిలో.. నాగారం మున్సిపాలిటీ లోని నాగారం మెయిన్ రోడ్డు ఆవేష రెస్టారెంట్ పక్కనే ఉన్న ప్లాట్ నెంబర్ 10 లోని 678 గజాల భూమిలో జి ప్లస్ టు పర్మిషన్తో నాలుగు అంతస్తుల భవనం మీకు గతంలో కనిపించేది... కానీ ఇప్పుడు అది 7 1/2 అంతస్తుల భవనంగా మారిపోయింది. స్థానిక ఇంటి యజమాని ఆరోపణల ప్రకారం గతంలో జి ప్లస్ టు పర్మిషన్ తో ఉన్న నాలుగు అంతస్తుల భవనం శ్రీనివాసరెడ్డి అనే వ్యక్తి నాయక్ అనే వ్యక్తికి పైన రెండు అంతస్తులను అమ్మి వేశాడు. కింద ఉన్న రెండు అంతస్తులో ఆరోపణ చేసిన వ్యక్తి నివసిస్తూ ఉండేవాడు. ఈ నేపథ్యంలో పైన రెండు అంతస్తులు ఉన్న నాయక్ తన వక్రబుద్ధిని చూపిస్తూ కింద ఉన్న రెండు అంతస్తుల భవనాన్ని కూడా తానే దక్కించుకోవాలని సదరు వ్యక్తి దగ్గరికి వెళ్లి నీ పేపర్స్ ను బ్యాంకులు కొలెట్రాల్లో పెట్టి నవు కదా వాటిని విడిపిస్తూ నీకు "రెండున్నర కోట్ల రూపాయలను ఇస్తా"! అంటూ ఆశ చూపి ఒక పత్రాన్ని తనతో రాయించుకొని 10 రోజుల్లో నీకు డబ్బులు ఇస్తాను అంటూ మాయ మాటలు చెప్పి గత పది నెలలుగా సతాయిస్తున్నాడని ఆరోపణదారుడు పూర్తి వివరాలను అందిస్తున్నాడు..

ఇప్పుడే అసలు సమస్య మొదలైంది.. సదరు నాయక్ అనే వ్యక్తి తక్కువకు అంటే 30 లక్షలకు బిల్డింగ్ తీసుకొని పూర్తిగా మొత్తం బిల్డింగునే కాజేయాలని చూస్తూ నాలుగు అంతస్తులున్న భవనంపై ఐదు ఆరు ఏడున్నర అంటే మూడు ఫ్లోర్ల కు పైగా అక్రమ నిర్మాణానికి తెర లేపాడు. నాయక్ అంటే కల్ నాయక్ అనుకుంటున్నాడో ఏమో తెలియదు కానీ పర్మిషన్ ఉండదు? అధికారులు అంటే లెక్కలేదు? ఎవరేం చేసుకుంటారో చేసుకొని? అంటూ సదరు అదే ఇంటి కింద రెండు అంతస్తుల ఓనర్ కు చుక్కలు చూపిస్తున్నాడు... దీనిపై ఆరోపణ చేస్తున్న సదరు వ్యక్తి కమిషనర్ కు పదేపదే చెబుతున్న పోలీస్ కంప్లైంట్ చేసిన ఎవరొస్తారో రానియ్ దేఖేంగే అంటున్న ఈ ఖల్ నాయకున్ని ఎవరు అడ్డుకుంటారో ఆ దేవుడికే తెలియాలి.

నమ్మించి నయవంచన చేస్తూ.. నేనున్నాను అంటూ తన గొంతుని కోస్తున్న ఇలాంటి నవీన నాగరిక సమాజంలో ఎవరిని నమ్మాల్నా వద్ద అనే విషయాన్ని జీర్ణించుకోలేక మామూలు జనం విలవిలలాడిపోతున్నారు... నమ్మితే నట్టేట ముంచే మనుషులను చూసి ఏమనాలో తెలియక నాగారం మున్సిపాలిటీలో ఈ అక్రమ నిర్మాణ దారుడికి అడ్డు అదుపు లేకుండా పోతుందని ఆవేదన వ్యక్తం చేస్తూ సదరు మునిసిపల్ కమిషనర్ కు మున్సిపల్ చైర్ పర్సన్కు చెప్పిన పట్టించుకోకపోవడం, చూస్తే దీని వెనుక బలంగా రాజకీయ కోణం ఉంది అని ఆరోపణదారుడు బలంగా ఆరోపిస్తున్నాడు... అయితే మున్సిపల్ శాఖలో పనిచేస్తున్న సదరు సిబ్బంది కళ్ళున్న చూడలేని అధికారులుగా పరిమిషన్ లేని కట్టడాలను చూస్తూ నిలబడిపోవడం వీళ్ళ అసహతనానికి రాజకీయ ఒత్తిడి ఉందా? అనే ఆరోపణలు గుప్పుమంటున్నాయి.. 20 నుంచి 30 లక్షల వరకు ముడుపులు నాగారం మున్సిపాలిటీలోని సదరు పెద్దలకు అందినట్టుగా గుసగుసలు వినపడుతున్నాయి... మొత్తానికి ప్లాట్ నెంబర్ 10, లోని 678 గజాల్లో 71/2 అంతస్తుల భవనానికి పర్మిషన్ లేకపోయినా ఈ ఖల్నాయక్ అక్రమ నిర్మాణాన్ని అడ్డుకునేది అధికారులు చూస్తూ నిలబడిపోవడం కాసులకు కక్కుర్తి పడడమేనా అంటూ స్థానికులు నిక్కచ్చిగా నిర్మొహమాటంగా ఆరోపణలు చేస్తున్నారు..



## చేపల వేటకు వెళ్లి ప్రమాదవశాత్తు చెరువులో పడి వ్యక్తి మృతి

- మేడ్చల్ జిల్లా శామిర్ పేట్ లో వెలుగు చూసిన ఘటన



**జయభేరి, ఫిబ్రవరి 26 :**

స్నేహితులతో కలిసి చేపల వేటకు వెళ్లి ప్రమాదవశాత్తు చెరువులో పడి ఓ వ్యక్తి మృతి చెందారు. ఈ విషాదకర సంఘటన మేడ్చల్ జిల్లా శామిర్ పేట్ చెరువు వద్ద చోటుచేసుకుంది. రాజబొల్లారం గ్రామానికి చెందిన సంపత్ కుమార్, నవీన్, బ్రహ్మ ముగ్గురు స్నేహితులు. వీరు ఆదివారం సాయంత్రం సమయంలో శామిర్ పేట్ చెరువు వద్ద చేరుకున్నారు. అనంతరం సరదాగా చేపలు పట్టడానికి చెరువులో దిగారు. ఈ క్రమంలో సంపత్ కుమార్ ప్రమాదవశాత్తు నీట మునిగి పోయాడు. ఇది గమనించిన తోటి స్నేహితులు అతన్ని వెలికితీయాగా అప్పటికే అతను మృతి చెందారు. మృతుని భార్య ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలి



**జయభేరి, ఇల్లందు సింగరేణి:**

సోమవారం ఇల్లందు ఏరియాలోని వై.సీ.ఓ.ఏ క్లబ్ నందు నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఏరియా సేవ అధ్యక్షురాలు నిమ్మీ ఆనంద్ ముఖ్యఅతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని సేవా సమితి సభ్యులు, సేవా ట్రైనర్స్ మరియు సింగరేణి మహిళా ఉద్యోగులు సాంస్కృతిక కార్యక్రమాలు, ఆట పాటలు నిర్వహించడం జరుగుతుందని కావున మహిళలందరూ అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిజిఎం పర్సనల్ జీవి మోహన్ రావు, సీనియర్ పర్సనల్ అధికారి సాయి స్వరూప్, సేవ సెక్రటరీ విజయ, సేవ జాయింట్ సెక్రెటరీ సులక్షణ, సేవా మెంబర్స్ ట్రైనర్స్ పాల్గొన్నారు.

## గ్యాస్ ధర చెల్లించాల్సిందే

సూచనలు ఇచ్చింది. లబ్ధిదారులు గ్యాస్ సిలిండర్ తీసుకున్నప్పుడు తొలుత పూర్తి ధర చెల్లించాల్సిందేనని.. ఆ తర్వాత రూ. 500 నగదు రీయింబర్స్ రూపంలో లబ్ధిదారుల అకౌంట్లలోకి బదిలీ చేస్తామని తెలిపింది. హైదరాబాద్లో ప్రస్తుతం గ్యాస్ సిలిండర్ ధర రూ. 955 కాగా.. ఇందులో వినియోగదారుడు చెల్లించాల్సింది రూ.500, కేంద్ర రాయితీ రూ. 40 పోనూ, మిగతా రూ. 415ని రాష్ట్ర ప్రభుత్వ రాయితీగా లబ్ధిదారులు బ్యాంకు ఖాతాల్లోకి జమ చేయనున్నట్టు తెలుస్తోంది. ఇలా రాష్ట్రంలోని ప్రతీ నగరం, పట్టణం, గ్రామం.. ఏ చోటైనా సిలిండర్ ఛార్జీల్లో తేడాలు ఉంటాయి. రవాణా ఛార్జీల వ్యత్యాసమే ఇందుకు కారణం. ఇక రాష్ట్రంలో ఉజ్వల గ్యాస్ కనెక్షన్ల లబ్ధిదారులు 11.58 లక్షల మంది ఉండగా.. వారందరినీ కూడా మహాలక్ష్మీ పథకంలోకి చేర్చింది కాంగ్రెస్ ప్రభుత్వం. వీరికి కేంద్రం నుంచి ప్రతి సిలిండర్కు రూ.340 రాయితీ లభిస్తోంది. అలాగే పథకంలో భాగంగా రూ.80 కోట్ల విడుదలకు అనుమతిస్తూ ఉత్తర్వులిచ్చిన సంగతి తెలిసిందే.

## లక్ష్మాపూర్ లో ఉపాధి హామీ పనులు ప్రారంభం

- ఉపాధి హామీ పథకం పేదలకు వరం లాంటిది - ఎంపిటిసి పారుపల్లి నాగరాజు



**జయభేరి, ఫిబ్రవరి 26 :**

ఉపాధి హామీ పథకాన్ని అర్హులైన వారందరూ సద్వినియోగం చేసుకోవాలని లక్ష్మాపూర్ ఎంపిటిసి పారుపల్లి నాగరాజు సూచించారు. మేడ్చల్ జిల్లా మూడుచింతల పల్లి మండలం లక్ష్మాపూర్ గ్రామంలో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం కింద చేపట్టే పనులను ఆయన ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో నివసించే పేదలకు ఉపాధి కల్పించాలనే ఉద్దేశ్యం తో కేంద్ర ప్రభుత్వం ఈ ఉపాధి హామీ పథకాన్ని ప్రారంభించిందని, దీనికి రాష్ట్ర ప్రభుత్వం కూడా తోడ్పాటు అందిస్తుందని వెల్లడించారు. వేసవిని దృష్టిలో పెట్టుకుని ఉదయం, సాయంత్రం వేళల్లో పనులు చేయాలని సూచించారు. అదేవిధంగా పనుల వద్ద కూలీలకు తాగునీరు, టెంట్ సదుపాయాలు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి శోభారాణి, ఫీల్డ్ అసిస్టెంట్ ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

# స్టోన్ క్రషర్ మిల్లును తొలగించాలి


▸ శేశాయికుంట గ్రామస్థుల డిమాండ్

**జయభేరి, డిండి :**

డిండి మండలం పరిధిలోని శేశాయికుంట గ్రామ సమీపంలోని గుట్ట వద్ద గల శ్రీ సాయి స్టోన్ క్రషర్ మిల్లును తొలగించాలని డిమాండ్ చేస్తూ గ్రామస్థులు ఆందోళన నిర్వహించారు. క్రషర్ మిల్లును, క్వారీని మూసేయాలని, గ్రామాన్ని కాపాడాలని నినాదాలు చేశారు. గ్రామానికి ఆనుకొని ఉన్న శివాలయం గుట్టను రాత్రి, పగలు భారీస్థాయిలో మందుగుండు సామాగ్రిని అమర్చి పేల్చుతున్నారని, దీంతో ఇళ్లన్నీ పగుళ్లు పడుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. గ్రామం మీదుగా టిప్పర్లను నడుపుతుండటం వల్ల ఊరంతా దుమ్ము, ధూళితో నిండిపోయి గ్రామస్థులు అనారోగ్యానికి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. శేశాయికుంట గుట్టపై పురాతన కాలం నాటి శివాలయం ఉందని, మూడు సంవత్సరాల క్రితం వరకు శివరాత్రి రోజు పెద్ద ఎత్తున జాతర చేసేవాళ్ళము అని, ఈ జాతరకు శేశాయికుంట, చెరుకుపల్లి తో పాటు డిండి మండల పరిధిలోని చాలా గ్రామల నుండి భక్తులు తరలి వచ్చే వారని, ఇప్పుడు క్రషర్ మిల్లు వల్ల శివాలయానికి వెళ్ళే దారులు మూసుకుపోతున్నాయి అని గ్రామస్థులు పేర్కొన్నారు. శేశాయికుంట గుట్ట కింద నుండి ఊట నీరు వస్తుందని, కొబ్బరినీళ్లు లా నీరు ఉండేదని, రెండు ఎకరాల. వరకు పొలం పారాడంతో పాటు, మేకలు, గేదెలు కాసే వారికి ఈ నీరే ఆధారంగా ఉండేదన్నారు. కానీ క్వారీ కారణంగా నీరు కలుషితమై కనుమరుగవుతున్నదని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి క్రషర్ మిల్లును, క్వారీని మూసేసి గ్రామాన్ని కాపాడాలని గ్రామస్థులు కోరుతున్నారు. క్రషర్ మిల్లును, క్వారీని మూసే వరకు ఆందోళన చేపడతామని గ్రామస్థులు ముక్త కంఠంతో చెబుతున్నారు.









## విద్యార్థుల భవిష్యత్తుకు ప్రైవేట్ విద్యాసంస్థలే బాధ్యత వహించాలి

▸ పిడిఎస్ యూ డిమాండ్

**జయభేరి, ఇల్లందు :**

ఇంటర్మీడియట్ విద్యాసంస్థల యాజమాన్యాలు విద్యార్థులకు హాల్ టికెట్స్ ఇవ్వకుండా కళాశాల ఫీజులు,బస్సు ఫీజులు చెల్లించాలని విద్యార్థులను మానసిక వేధింపులకు గురి చేస్తున్నారని పి డి యస్ యూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి కాంపాటి పృథ్వీ ఒక ప్రకటనలో తెలిపారు. ఇల్లందులో ప్రైవేటు విద్యాసంస్థలు ఫీజులు చెల్లించలేదని 80 శాతం మంది విద్యార్థులకు హాల్ టికెట్స్ నిలిపివేయడం సరైనది కాదని అన్నారు.పరీక్షలకు ఒకే ఒక్క రోజు గడువు ఉండడంతో విద్యాసంస్థల యాజమాన్యాలు విద్యార్థులకు హాల్ టికెట్ ఇవ్వకపోవడంతో మానసిక ఒత్తిడికి గురవడమే కాకుండా విద్యార్థులు అవమానానికి గురవుతున్నారని తెలిపారు. ఓ కళాశాల యాజమాన్యం తల్లిదండ్రులు కన్నీరు పెడుతూ కాళ్ళ మీద పడ్డా కనికరించకుండా ఫీజులు చెల్లించాల్సిందేనని లేదంటే మీ హాల్ టికెట్స్ ఇవ్వమని బెదిరింపులకు గురి చేయడం బాధాకరమని అన్నారు. తక్షణమే జిల్లా అధికారులు స్పందించి ఇప్పటివరకు హాల్ టికెట్స్ మంజూరు చేయని ప్రైవేటు విద్యాసంస్థల యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. విద్యార్థులు ప్రైవేటు విద్యాసంస్థల యాజమాన్యాలు హాల్ టికెట్స్ ఇవ్వలేదని ఎవరు భయాందోళనకు గురి కావాల్సిన అవసరం లేదని ఆన్లైన్ సెంటర్లలో హాల్ టికెట్స్ డౌన్లోడ్ చేసుకునే అవకాశాన్ని ఇంటర్మీడియట్ బోర్డు అవకాశం కల్పించిందని విద్యార్థులు తమ హాల్ టికెట్స్ ని ఆన్లైన్ సెంటర్లలో డౌన్లోడ్ చేసుకోవచ్చని తెలిపారు. కొంతమంది విద్యార్థులకు దీనిపై స్పష్టత లేకపోవడం వలన కళాశాల యాజమాన్యాలు ప్రిన్సిపాల్ సంతకం హాల్ టికెట్స్ పై ఉండాల్సిందేనని ప్రవేట్ విద్యాసంస్థల యాజమాన్యాలు తెలపడంతో విద్యార్థులు గందరగోళానికి గురవుతున్నారని అలాంటి భయం అక్కరలేదని అన్నారు. విద్యార్థులు ఇలాంటి అవకాశాన్ని వినియోగించుకోకముందే యాజమాన్యాలు ఇబ్బంది పెట్టకుండా గౌరవంగా విద్యార్థుల హాల్ టికెట్స్ ఇవ్వలని డిమాండ్ చేశారు.

## జీఓ నెంబర్ 3కి చట్టబద్ధత కల్పించాలి

▸ టి ఎస్, ఏటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు మోకాళ్ల శ్రీనివాసరావు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కబ్బాకుల రవి డిమాండ్

▸ ఆదివాసీ ఉపాధ్యాయులు జాతి హక్కులకై పోరాడాలని పిలుపునిచ్చారు

▸ త్వరలో రాష్ట్ర మహాసభలు నిర్వహణ




**జయభేరి, ఇల్లందు :**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జీఓ నెంబర్ 3కి చట్టబద్ధత కల్పించేలా చర్యలు చేపట్టాలని టి ఎస్ ఏ టి ఎఫ్ అధ్యక్షులు మోకాళ్ల శ్రీనివాసరావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కబ్బాకుల రవి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం ఇల్లందు గోవింద్ సెంటర్ లోని పెన్షనర్స్ భవన్ నందు తెలంగాణ రాష్ట్ర ఆదివాసీ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర విస్తృత స్థాయి సమావేశం జరిగింది. ఈ సమావేశానికి వివిధ జిల్లాల నుండి రాష్ట్ర, జిల్లా, మండల బాధ్యులు హాజరైనారు. ఈ సమావేశానికి హాజరైన రాష్ట్ర అధ్యక్షులు మోకాళ్ల శ్రీనివాసరావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కబ్బాకుల రవి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం షెడ్యూల్డ్ ఏరియా ఏజెన్సీలో ఆదివాసీ నిరుద్యోగులకు ఉపాధ్యాయ, ఉద్యోగ అవకాశాలు, ఉపాధ్యాయులకు ఏజెన్సీలో పదోన్నతులు కల్పించే విధంగా పటిష్టమైన జీఓ నెం .3కి చట్టబద్ధత కల్పించాలనీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది. ఏజన్సీ ప్రాంతాల్లో ఉద్యోగ విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు ఉద్యోగులకు నూతన పి అర్ సి లో హెచ్ ఆర్ ఏ, ఏ హెచ్ ఆర్ ఏ, ఎస్ సి ఏ వంటి ఏజన్సీ అలవెన్సులు అధిక మొత్తంలో పెంచాలని కోరారు. ఆదివాసీ గిరిజన సామాజిక వర్గం నుండి ఉద్యోగాలు చేస్తున్న ఉపాధ్యాయులు ఉద్యోగులు ఆదివాసీల అస్తిత్వ మనుగడ కోసం, హక్కుల కోసం పోరాడాలని పిలుపునిచ్చారు. ఆదివాసీ ఉపాధ్యాయులు ఉద్యోగులు ఆదివాసీ గూడేలలో విస్తృతంగా పర్యటించి జాతి హక్కులను ఆదివాసీ ప్రజలకు హితబోధ చేసి జాతి హక్కుల కోసం ఉద్యమాల బాట పట్టించాలని ఆదివాసీ ఉపాధ్యాయ సమాజాన్ని కోరారు. ఆదివాసీ ఉపాధ్యాయులు ఉద్యోగులను జాగృతం చేయడం కోసం వచ్చే నెలలో టి ఎస్ ఏ టి ఎఫ్ రాష్ట్ర మహాసభలు నిర్వహిస్తామని అన్నారు. ఈ రాష్ట్ర మహాసభలు విజయవంతం చేయడానికి ప్రతి ఒక్క ఆదివాసీ ఉపాధ్యాయుడు సహకరించి మహా సభలకు హాజయ్యేందుకు సంసిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో రాష్ట్ర గౌరవ అధ్యక్షులు వాసం కుమార స్వామి, రాష్ట్ర ప్రచార కార్యదర్శి కు అంజయ్య, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఉడతనూరి లింగయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షులు పీర్ల కృష్ణబాబు, మర్రిపల్లి విజయ్ భాస్కర్, రాష్ట్ర కార్యదర్శులు కుంజ క్రిష్ణ, కోరం సంతోష్ కుమార్, భద్రాద్రి జిల్లా అధ్యక్షులు పాయం ఆనందరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి చాపల రమేష్ బాబు, మహబూబాబద్ జిల్లా అధ్యక్షులు సిద్దబోయిన భిక్షం, జిల్లా ప్రధాన కార్యదర్శి కల్తీ భాస్కర్, ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి బొగ్గుల లక్ష్మయ్య, నాగర్ కర్నూలు జిల్లా అధ్యక్షులు కత్రాజు లింగుస్వామి వివిధ జిల్లాల నాయకులు, మండల నాయకులు పాల్గొన్నారు.



## యూనిఫామ్స్ బహుకరించిన హెచ్ బి ఎల్ సంస్థ

నేటి బాలలే రేపటి పౌరులు

**జయభేరి, ఫిబ్రవరి 26 :**

నేటి బాలలే రేపటి భావి భారత పౌరులని హెచ్. బి. ఎల్ కంపెనీ మేనేజర్ శ్రీకాంత్ అన్నారు. మేడ్చల్ జిల్లా శామీర్ పేట్ మండల కేంద్రం లోని అంగన్ వాడి కేంద్రం లో హెచ్.బి. ఎల్ కంపెనీ ఆధ్వర్యంలో చిన్నారులకు యూనిఫామ్స్, పాలు తాగడానికి కప్స్, చాపలు, పలకలు వేయింగ్ మిషన్ లు అందచేశారు. అనంతరం హెచ్.బి. ఎల్ సంస్థ మేనేజర్ శ్రీకాంత్, సీఎస్. ఆర్ అసోసియేటర్ విజయలక్ష్మిలు మాట్లాడుతూ అంగన్ వాడి కేంద్రానికి విచ్చేసే చిన్నారులకు నాణ్యమైన పౌష్టికాహారం అందించేందుకు తమ వంతుగా కృషి చేస్తున్నట్లు తెలిపారు. మండలం లోని ప్రతి అంగన్ వాడి కేంద్రంలో పాలు, అరటిపండ్లు, 2 జతల యూనిఫామ్స్ మరియు ఇతర సామాగ్రి అందించనున్నట్లు వారు వెల్లడించారు. ఈ అవకాశాన్ని చిన్నారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి ఎల్లు బాయి బాబు, జడ్పిటిసి అనిత లాలయ్య, ఎంపిడివో మమతా బాయి, ఎంపిటిసి సాయిబాబు, కార్యదర్శి మౌనిక, అంగన్ వాడి టీచర్లు తదితరులు పాల్గొన్నారు.





## ఉద్యోగులకు క్వార్టర్స్ కౌన్సిలింగ్

**జయభేరి, ఇల్లందు సింగరేణి :**

సోమవారం ఎస్వోటు జియం కార్యలయం నందు ఇల్లందు ఏరియా సింగరేణి ఉద్యోగులకు క్వార్టర్ కౌన్సిలింగ్ నిర్వహించ బడినది. ఈ కౌన్సిలింగ్ లో ఫ్రెష్ ఎలాట్ మెంట్, బెటర్ మెంట్ మరియు చేంజ్ ఆఫ్ క్వార్టర్ కొరకు దరఖాస్తు చేసుకున్న 20 మంది ఉద్యోగులలో అర్హులైన 8 మందికి క్వార్టర్లు కేటాయించడమైనది. ఈ సందర్భముగా ఎస్వోటు జియం మల్లారపు మల్లయ్య మాట్లాడుతూ హాజరైన అందరికి క్వార్టర్ అలాట్మెంట్ ఉత్తర్వులు జారిచేయ బడతాయని, అలాగే క్వార్టర్ ఎలాట్ మెంట్ కమిటి వారు పూర్తి పారదర్శకంగా, ఎలాంటి సిఫార్సులకు తావు లేకుండా నిబంధనలకు అనుగుణంగా క్వాటర్లు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో డిజియం (పర్సనల్) జీవి.మోహనరావు, జూనియర్ అసిస్టెంట్ వీరన్న, ఇతర ఉద్యోగులు పాల్గొన్నారు.

## బోడుప్పల్ 5వ డివిజన్లో నూతన తార్ రోడ్డు శంకుస్థాపన

▸ సుమారు 16 లక్షల నిధులతో ఎన్ఐఎన్ కాలనీలో తార్ రోడ్డు

▸ డివిజన్ అభివృద్ధి లక్ష్యంగా నిరంతర కృషి

▸ కార్పొరేటర్ సింగిరెడ్డి పద్మారెడ్డి

**జయభేరి, మేడిపల్లి :**

బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 5వ డివిజన్ ఎన్ ఐ ఎన్ కాలనీలో వెంకటేశ్వర స్వామి దేవాలయం నుండి వీక్లీ మార్కెట్ వరకు నూతన తార్ రోడ్ నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా స్థానిక కార్పొరేటర్ సింగిరెడ్డి పద్మారెడ్డి పాల్గొని రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్బంగా సింగిరెడ్డి పద్మారెడ్డి మాట్లాడుతూ సుమారు 16 లక్షల నిధులతో నిత్యం రద్దీగా ఉండే మార్కెట్ రోడ్డు ప్రజల సౌకర్యార్థం నూతనంగా తారు రోడ్డు నిర్మిస్తున్నామని, వేసవిని దృష్టిలో పెట్టుకుని డివిజన్లో మంచినీటి సమస్యలు లేకుండా ముందస్తుగా నూతన పైప్ లైన్ నిర్మాణాలు చేశామని, నిరంతర ప్రజాసమస్యలపై దృష్టి సారించి బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ లోనే 5వ డివిజన్ ను అభివృద్ధిలో ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతున్నామని, డివిజన్ అభివృద్ధిలో సహకరిస్తున్న మేయర్ సామల బుచ్చిరెడ్డి, డిప్యూటీ మేయర్ కొత్త లక్ష్మీ రవి గౌడ్, పాలకవర్గ సభ్యులకు డివిజన్ నాయకులకు, ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నానని సింగిరెడ్డి పద్మారెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో పన్నాల బుచ్చిరెడ్డి, వెంకటరెడ్డి, మాధవ రెడ్డి, రవీందర్ రెడ్డి, ఆటో సత్యం, గణేష్, బ్యాంక్ మల్లయ్య గోపిరెడ్డి, రాధిక కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.





## కారు అదుపు తప్పి చెట్టును ఢీకొన్న యువకుడు మృతి



**జయభేరి, టేకులపల్లి :**

స్నేహితుడితో కలిసి ఎటపాకకి వెళ్తున్న క్రమంలో కారు అదుపు తప్పి రోడ్డు పక్కన ఉన్న చెట్టు ఢీకొవడంతో టేకులపల్లి మండలానికి చెందిన వ్యక్తి యువకుడు మృతి చెందిన సంఘటన మండలంలో చోటు చేసుకుంది. సోమవారం టేకులపల్లి మండల రేగుల తండా గ్రామానికి చెందిన జటోత్ వెంకన్న,బుజ్జిల పెద్ద కుమారుడు జటోత్ శ్రీనివాస్(23) అనే యువకుడు తన స్నేహితుడు భూక్య రాముతో కలిసి ఎటపాకకు తన సొంత కారులో ఆదివారం రాత్రి 10గంటలకు ఇంటి నుంచి బయటకు వెళ్ళారు. భద్రాచలం దాటిన తరువాత ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఎటపాక పోలీస్ స్టేషన్ పరిధిలో రాత్రి 1గంట సమయంలో కారు అదుపు తప్పి రోడ్డు పక్కన ఉన్న చెట్టుకు ఢీకొట్టింది. శ్రీనివాస క్కు తీవ్రగాయాలు అయ్యాయి. వెంటనే 108 వాహనంలో భద్రాచలం ప్రభుత్వ హాస్పటల్ కు తీసుకెళ్లగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. మృతుడికి భార్య, మూడు నెలల పాప ఉన్నారు.

## ఎస్ ఐ ని మర్యాదపూర్వంగా కలిసిన నాయకులు



**జయభేరి, టేకులపల్లి :**


టేకులపల్లి పోలీస్ స్టేషన్ లో నూతనముగా వచ్చిన ఎస్ ఐ సైదా రాహూఫ్ ను మర్యాపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి, మిఠాయి పంచిన బీజేపీ మండల మండల అధ్యక్షుడు దారవత్ బాలాజీ నాయక్ బీజేపీ టీచర్స్ సెల్ జిల్లా కన్వీన్ వి . హాథీరామ్ నాయక్ మండల ఉపాధ్యక్షులు రాములు నాయక్ కిసాన్ మోర్చ అధ్యక్షులు బాల నాయక్ భద్రు నాయక్ సుక్కో తదితరులు శుభాకాంక్షలు తెలియజేశారు.

## నాసి రకం మిక్చర్ కంపెనీపై పోలీసుల దాడి

**జయభేరి, మేడిపల్లి :**

మేడ్చల్ జిల్లా మేడిపల్లి పీఎస్ పరిధి పర్వతాపూర్ లో మిక్చర్, బోంది తయారీ కంపెనీ పై మల్కాజిగిరి ఎస్ఓటి పోలీసులు దాడి చేసారు. మిక్షర్, బోంది తయారీలో వాడే ఎక్స్పైరీ అయిపోయిన కెమికల్స్, ఎక్స్పైరీ అయిపోయిన మిక్షర్, బోంది, పల్లి ప్యాకెట్లు స్వాదీనం చేసుకున్నారు. ఒకరిని ఒకరు అరెస్ట్ చేసారు. మిక్షర్, బోంది తయారీలో వాడే కెమికల్స్ ఎక్స్పైరీ అయిపొయిన వాటినే వాడుతున్నట్లు ఎస్ఓటి పోలీసుల గుర్తించారు. . మిక్షర్, బోంది, పల్లి ప్యాకెట్లు కూడా ఎక్స్పైరీ అయినట్లు గుర్తించారు. కంపెనీ సీజ్ చేసారు. ఈ కెమికల్స్ కలిసిన మిక్షర్, బోంది, పల్లిలు తినడం వలన క్యాన్సర్ వచ్చే అవకాశం వుంది. నిందితునితో పాటు, ఎక్సైరీ కెమికల్స్, ఎక్సైరీ అయిన తిను బండారాలను మేడిపల్లి పోలీసులకు ఎస్ ఓటి పోలీసులు అప్పగించారు. మేడిపల్లి పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నారు.








# నాలో రామలక్ష్మిని చూడలేకపోయారు

సమంత తెలుగుతెరకు పరిచయమై నిన్నటికి సరిగ్గా పధ్నాలుగేళ్లు. 14ఏళ్ల క్రితం అదే రోజున 'ఏ మాయ చేశావే' విడుదలైంది. అందులో సమంతను చూసి యువతరం హృదయాలు బరువెక్కాయి. అయితే.. తను తెలుగు సినిమాను ఏలుతుందని మాత్రం అప్పుడు ఎవరూ ఊహించలేదు. తొలి సినిమాలో క్లాస్‌గా కనిపించిన సామ్.. కాలక్రమేణ మాస్ హీరోయిన్‌గా వెండితెరపై మెరుపులు మెరిపించింది. ముఖ్యంగా 'రంగస్థలం'లో తాను నటించిన రామలక్ష్మి పాత్ర అయితే.. నెక్ట్స్ లెవల్. కెరీర్ 14ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా తాను నటించిన పాత్రల గురించి అభిమానులతో ముచ్చటించారు సామ్. రామలక్ష్మి పాత్ర గురించి ఆసక్తికరంగా మాట్లాడింది. 'ఆ పాత్రకు నన్ను అనుకోగానే సుకుమార్ టీమ్‌లోనే చాలామంది అనుమానాలు వ్యక్తం చేశారట. ఎందుకంటే రామలక్ష్మి పల్లెటూరి అమ్మాయి. నేను అప్పటివరకూ చేసిన పాత్రలన్నీ రామలక్ష్మికి పూర్తి భిన్నమైనవి. రామలక్ష్మి మాటతీరు.. ఆటిట్యూట్ అంతా భిన్నంగా ఉంటాయి. అందుకే వాళ్లు నాలో రామలక్ష్మిని చూడలేకపోయారు. కానీ సుకుమార్ చూశారు. కాబట్టే ప్రపంచం చూసింది. అందరూ మెచ్చుకున్నారు కూడా. డీ గ్లామరైజ్డ్ కేరక్టరే అయినా.. రామలక్ష్మిలో ఏదో తెలియని అందం. నన్నడిగితే నా మిగతా కేరక్టర్లకంటే రామలక్ష్మే అందగత్తె' అంటూ చెప్పుకొచ్చింది సామ్.



# 70 ఏండ్ల వృద్ధుడి పాత్రలో..

మెగాస్టార్ చిరంజీవి కథానాయకుడిగా 'బింబిసార' ఫేమ్ వశిష్ట దర్శకత్వంలో తెరకెక్కుతున్న సోషియో ఫాంటసీ చిత్రం 'విశ్వంభర'. చిరంజీవి నటిస్తున్న 156వ సినిమా ఇది. యూవీ క్రియేషన్స్ పతాకంపై విక్రమ్, వంశీ, ప్రమోద్ నిర్మిస్తున్నారు. పంచభూతాలు, ముల్లోకాల కాన్సెప్ట్స్ ప్రధానంగా ఫాంటసీ అడ్వెంచరస్ థ్రిల్లర్‌గా ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నట్లు సమాచారం. ప్రస్తుతం చిత్రీకరణ జరుగుతున్నది. కొద్ది రోజుల క్రితం విడుదల చేసిన కాన్సెప్ట్ వీడియో సినిమాపై మరింతగా అంచనాలను పెంచింది. ఫాంటసీ చిత్రం కావడంతో చిరంజీవి పాత్ర ఎలా ఉంటుందోనని అభిమానులు ఉత్సుకతగా ఎదురుచూస్తున్నారు. తాజా సమాచారం ప్రకారం ఈ సినిమాలోని కీలకమైన ఫ్లాష్‌బ్యాక్ ఎపిసోడ్‌లో చిరంజీవి డబ్బు ఏండ్ల వృద్ధుడి పాత్రలో కనిపిస్తాడని, కథాగమనంలో ఆ సన్నివేశాలు కీలకంగా ఉంటాయని చెబుతున్నారు. ఆ ఎపిసోడ్ తాలూకు విజువల్స్ కూడా అబ్బురపరిచే రీతిలో ఉంటాయని సమాచారం. వచ్చే ఏడాది సంక్రాంతికి ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకురానుంది.

# నా పేరును రాజకీయంగా వాడుకోవద్దు

సినీ నటుడు మోహన్‌బాబు వార్నింగ్



తన పేరును కొందరు రాజకీయంగా వాడుకుంటున్నారని ప్రముఖ సినీనటుడు మోహన్‌బాబు అన్నారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా ఓ లేఖను విడుదల చేశారు. ఈ మధ్య తన పేరును రాజకీయంగా కొందరు ఉపయోగించుకుంటున్నట్టు తన దృష్టికి వచ్చిందని పేర్కొన్నారు. దయచేసి ఏ పార్టీ వారైనా తన పేరును వారి స్వప్రయోజనాల కోసం వాడుకోవద్దని విజ్ఞప్తి చేశారు. మనం అనేక భావావేశాలున్న వ్యక్తుల ప్రపంచంలో జీవిస్తున్నామని, ఎవరి అభిప్రాయాలు వారివని, అది వ్యక్తిగతమని పేర్కొన్నారు. చేతనైతే నలుగురికి సాయపడడంపైనే దృష్టిపెట్టాలని గానీ సంబంధం లేనివారిని రాజకీయ పార్టీల్లోకి, వారి అనుబంధ సంస్థల్లోకి తీసుకురావడం బాధాకరమని తెలిపారు. ఈ విషయాలను ఉల్లంఘించిన వారిపై న్యాయపరమైన చర్యలు తీసుకుంటానని లేఖలో హెచ్చరించిన ఆయన ఎవరిని ఉద్దేశించి ఈ పోస్ట్ చేశారన్నది మాత్రం చెప్పలేదు.



# రిపోర్టర్ లక్ష్మిగా అలరిస్తా

'హీరోయిన్ కావాలనేది నా చిన్ననాటి కల. సినిమాలంటే పిచ్చి. అందుకే ఎంతో కష్టపడి సినిమాల్లోకి వచ్చాను. నా కల నిజమైనందుకు దేవుడికి థాంక్స్ చెప్పుకుంటున్నాను' అంటున్నది ఢిల్లీభామ రాశి సింగ్. ఆమె కథానాయికగా నటించిన చిత్రం 'భూతద్దం భాస్కర్ నారాయణ'. శివ కందుకూరి కథానాయకుడిగా నటించిన ఈ చిత్రానికి పురుషోత్తం రాజ్ దర్శకుడు. స్నేహాల్, శశిధర్, కార్తీక్ నిర్మాతలు. మార్చి 1న సినిమా విడుదల కానుంది. ఈ సందర్భంగా రాశి విలేకరులతో ముచ్చటించింది. 'మాది రాయపూర్. ఢిల్లీ యూనివర్సిటీలో చదువుకున్నాను. ఏడాది కాలంపాటు ఎయిర్ హోస్టెస్‌గా చేశాను. సంతోశ్ శోభన్ 'ప్రేమ్‌కుమార్' ఓటీటీ ఫిల్మ్‌తో హీరోయిన్ అయ్యాను. ఆహాలో 'పాపం పసివాడు' చేశాను. వాటిల్లో నా నటన నచ్చే కథానాయికగా తీసుకున్నారు దర్శకుడు శివ కందుకూరి' అని తెలిపారు రాశి. ఇంకా చెబుతూ ' ఇందులో నా పాత్ర పేరు లక్ష్మి. గాళ్ నెక్ట్స్ డోర్ లాంటి పాత్ర. ప్రెస్ రిపోర్టర్‌గా కనిపిస్తాను. కథలో నా పాత్ర చాలా బలంగా ఉంటుంది. రొమాంటిక్ సస్పెన్స్ థ్రిల్లర్‌గా దర్శకుడు ఈ సినిమాను తెరెక్కించాడు. క్లైమాక్స్‌ని అస్సలు ఊహించలేరు' అని చెప్పారు. హైదరాబాద్, టాలీవుడ్ ఫిల్మ్ ఇండస్ట్రీ.. ఈ రెండూ తనకు చాలా ఇష్టమని, అందుకే ముంబయి నుండి వచ్చి ఇక్కడే సెటిల్ అయ్యానని, తెలుగు కూడా నేర్చుకుంటున్నానని రాశిసింగ్ చెప్పుకొచ్చింది.

# 'ఆర్టికల్ 370' సినిమాపై బ్యాన్ విధించిన అరబ్ దేశాలు

బాలీవుడ్ నటి యామి గౌతమ్, ప్రియమణి ప్రధాన పాత్రల్లో నటించిన తాజా చిత్రం 'ఆర్టికల్ 370'. ఈ సినిమాకు రెండుసార్లు జాతీయ అవార్డు గ్రహీత ఆదిత్య సుహాస్ జంభలే దర్శకత్వం వహించగా.. జియో స్టూడియోస్, A B62 స్టూడియోస్ బ్యానర్‌లపై ఉరి: ది సర్జికల్ స్ట్రైక్ ఫేమ్ ఆదిత్య ధర్ నిర్మించాడు. ఈ సినిమా ఫిబ్రవరి 23న ప్రేక్షకుల ముందుకు వచ్చి ప్రస్తుతం పాజిటివ్ టాక్‌తో దూసుకుపోతుంది. అయితే ఈ సినిమాకు పాజిటివ్ రివ్యూస్‌తో పాటు నెగిటివ్ రివ్యూస్ వస్తున్న విషయం తెలిసిందే.

ఇదిలావుంటే తాజాగా ఈ సినిమాపై అరబ్ దేశాలు బ్యాన్ విధించాయి. ఈ సినిమా ఒక వర్గాన్ని మాత్రమే అణచివేతకు గురయినట్లు మరో వర్గం మొత్తం విలన్స్ అన్నట్లు చూపించారని అందుకే ఈ సినిమాను బ్యాన్ చేస్తున్నట్లు ప్రకటించాయి. మరోవైపు ఈ సినిమా విడుదల కాకముందే ప్రధాని మోడీ కొన్ని విషయాల గురించి సరైన సమాచారం తెలుసుకోవాలంటే 'ఆర్టికల్ 370' లాంటి చిత్రాలను చూడాలని ప్రకటించాడు. దీంతో ఈ మూవీ చూసిన నెటిజన్లు కొందరు ప్రశంసలు కురిపిస్తుండగా.. మరికొందరు ఇది ఒక బీజేపీ ప్రాపగండ మూవీ అని.. కామెంట్స్ చేస్తున్నారు. కాశ్మీర్ ఫైల్స్, కేరళ స్టోరీ, రజాకర్ ఫైల్స్ 'ఆర్టికల్ 370' ఇలా బీజేపీ ప్రాపగండ మూవీలన్నింటిని ఒక్కొక్కటిగా వదులుతుందని నెటిజన్లు తెలుపుతున్నారు. ఈ సినిమా కథ విషయానికి వస్తే.. 2019 ఫిబ్రవరి 14న పుల్వామా దాడి జరిగిన అనంతరం జమ్ముకశ్మీర్ కు ప్రత్యేక ప్రతిపత్తిని కల్పించే ఆర్టికల్ 370 రద్దు చేసే అంశం తెరపైకి వస్తుంది. అయితే ఆర్టికల్ 370ను రద్దు చేసే క్రమంలో కశ్మీర్‌లో ఎలాంటి సంఘటనలు చోటుచేసుకున్నాయి అనే ఆధారంగా ఈ సినిమా వచ్చింది. ఇక ఈ సినిమాలో యామి గౌతమ్ పవర్‌ఫుల్ ఇంటెలిజెన్స్ ఆఫీసర్‌గా కనిపించనుండగా.. ప్రియమణి కీలక పాత్ర పోషించింది.



Printed and Published & Owned by MOTHE RAGHU THIRUPATHI REDDY, Printed at DOLPHIN GRAPHICS, #24-88/1, L.N. Colony, IDA Uppal, Hyderabad, Medchal-Malkajgiri, telangana-500039.
Publishedat # 2-20-2/71/C, Ganesh Nagar, Uppal, Hydrebad, Medchal-Malkajgiri-500039. Editor: M. R. Thirupathi Reddy. Cell: 9391 544 889 RNI No: TELTEL12264. email: jayabherinews@gmail.com, www.jayabheridaily.com